# స్వయంకృతులు

“ఇంకా చాలాసేపు చదవాలా ఆపుస్తకం?” అన్నది చూసి, చూసి సావిత్రి. శర్మ పుస్తకం దించి, తలెత్తిచూసి, నవ్వాడు.

“ఊఁ..మరిరేపుక్లాసులో ఏం చెప్పమంటావు పాఠం — చదువుకోకపోతే ?” అన్నాడు.

సావిత్రి ఓనిముషం అతనివంక చూసి వెళ్లిపోయింది. కాస్సేపటికి రేడియో త్రిప్పడం వినిపించింది శర్మకి.


## శ్రీమతి తురగా జానకీరాణి

శర్మ ఆమెచేతిని విడిచిపెట్టాడు. “మళ్ళీ' అమాట మాత్రం వదలవు సావిత్రీ. నీకిదేం ముచ్చటచెప్పు.” అన్నాడు.

ఆమె నవ్వింది. “ఏం అడిగితే ? ఇంతచక్కని

ప్రే — మిం — చ — లే — దు. నాహృదయంలో గృహప్రవేశం చేసిన దానివినువ్వే. సరేనా ?”

సావిత్రి అడ్డంగా తలూపింది. “నేను



“సావిత్రీ!” అని పిల్చాడు అతను. రేడియో ఆపేసి, యివతలకి వచ్చిందామె. “ఏమిటి ?” అన్నది.

“రా కూర్చో.” అన్నాడతను.

“ఊహూఁ.”

“రమ్మంటే. రా మరి. ఖబుర్లు చెబుతాను. రా” అన్నాడు. ఆమె వెళ్లి అతని ప్రక్కనే సోఫాలో కూర్చుంది.

“ఇంక చెప్పు” అన్నాడతను ఆమెచేతిని తన చేతుల్లోకి తీసుకుని.

“మీరేచెప్పండి.”

“ఏం చెప్పమంటావు ?”

ఆమెకళ్ళు అతని మీదనిల్పి, “నిన్ననేనడిగిన విషయం — చెప్పండి.”

ముఖం ఆవాక్కులజాట్టు — గట్టిగా గాలివీస్తే గులాబీగా ఐపోయే శరీరకాంతి— ఏమీ జరక్కుండానే గడిచాయా ?”

శర్మ వచ్చేనవ్వును ఆపుకున్నాడు. “చూడు —యిల్లా ఎవరైనా ఆడవాళ్లని షర్మించడం విన్నాంకానీ యిదెప్పుడూ వినలేదు. నువ్వేమిటి చెప్పు వేధిస్తున్నావుయిల్లా! నేను యిదివరలో ఏ — అ — మ్మా — యి — నీ

నమ్మను. పోనీ ప్రేమకాకపోతే మానె. ఎప్పుడూ ఒక్కసారి కూడా మనస్సు చలించలేదూ ? కాలేజీలో అందమైన అమ్మాయిలతో పరిచయాలుండేవికదా — అంత మందితో కలిసి నాటకాలు వేసేవారు కదా. ఒక్కసారైనా మనస్సు కొంచెం మొగ్గలేదూ ఎవరివేపు ?”

శర్మ లేచి మంచున్నాడు. సిగరెట్టు తీసి,

అంటించుకుని, అగ్గిపుల్ల విస్సిరి టేబిల్ పడేశాడు. టేబులుమీదున్న పేపర్‌వెయిట్ వేశాడు. [illegible] 'జఠ' మని అరిచి, అది బట్టల్లోంచి ఒక పుష్పం మనుటే మీదపడి, అందంగా వూగింది.

"చెప్పావమరి నిజంగా ? గోలపెట్టుకుంటా వని..." అన్నాడు చిరునవ్వుతో.

సావిత్రి కూడా నవ్వింది. "చెప్పమనేగా నేను అడిగేది. జరిగినది ఎల్లాగూ జరిగింది. ఇంక నేను గోలపెట్టి మాత్రం లాభమేమిటి ?"

శర్మ సిగరెట్టుపొగ గాలిలోకి వూది, కళ్ళు సగం మూసుకుని, ఆపైగ వంక చూశాడు.

"నేను బి. ఏ. లో వున్నాను అప్పట్లో. ఇరవై ఏళ్ళు వున్నాయనుకుంటాను. మా క్లాసులో ఆరుగురుండేవారు ఆడపిల్లలు. వాళ్ళందర్లోకీ చలాకీగా వుండేది ఓ అమ్మాయి. వాళ్ళంతా ఎదురు పడినప్పుడు సహజంగా ఎవరివైనా చూపులు ఆ అమ్మాయి మీదకే మరలేవి. చాలా డబ్బున్న వాళ్ళమ్మాయి."

సావిత్రి నేను తిరిగాడను. అతని వంకే చూస్తోంది ఆమె. "పేరేమిటి ?" అన్నది.

"రాధ. ఆపేరుకూడా ఆరోజుల్లో రొమాంటిక్‌గా అనిపించేది. నేను సైకిలు మీద కాలేజి గేటుని సమీపించే సరికి, నావెనకనుంచి దూసుకు వస్తుండేది ఆమెకారు. రోజూ అల్లాగే జరిగేది. ఆకారు నన్ను దాటుతోంటే, సైకిలు దిగి, పక్కకి నిలబడే వాడిని. ఆ నల్లనికారుని కళ్ళతో చూడడమే కానీ — అంతకంటే నామనస్సు ఏవిధంగాను నిలిచేదికాదు — అదృశ్యమైపోయేది.

ఒకరోజు — అల్లాగే నేను పక్కకి నుంచుని వున్నాను. కారు వెళ్ళిపోయింది. వాళ్ళన్నీ అక్కడే పడిన ఒక రుమాలు మీదికి పోయింది. వంగి, తీశాను. తెల్లని రుమాలు — ఇంగ్లీషురంగుల్లో వున్నవి పూలున్నాయి నాలుగూ. అప్రయత్నంగా వాసన చూశాను. సువాసన వేస్తోంది. గులాబి వాసన అనిపించింది. అసలునాకు అప్పట్లో అత్తరులూ ఒకమోదిరి వుండేవి. వాసనలు మరీ మామూలుగా వుంటేనే కానీ నాముక్కుకి తగిలేవి కావు. అల్లాంటిది అది గులాబి వాసనని గ్రహించడానికి నో కారణం వుంది. ఆరోజు కారులోకి చూశాను. రాధ గులాబీలు పెట్టుకుని, యీ రుమాలు బయటకు పడేసింది గేటుదగ్గర.

ఆ రుమాలు నేను జేబులో పెట్టుకున్నాను. నామనస్సులో వూహాలు మెదిలాయి. రుమాలు ఎందుకు పడేసింది తను? సైకిలు స్టాండులో పెట్టి, క్లాసులోకి వెళ్ళి పుస్తకాలుపెట్టి, వరండాలో నుంచున్నాను. రాధ చేసిన పని నామనస్సులో ఆలోచనలు రేపింది. నేనున్నానని తెలిసి, ఆ అమ్మాయి రుమాలు పడేస్తే ఒకటే అర్థం దానికి — నాగుండెలు వేగంగా కొట్టుకున్నాయి. నేను నాకే కొత్తగా అనిపించాను. పదినిముషాల తర్వాత లెక్చరరు రాలేదుకాబట్టి మాకు క్లాసు లేదు తేలింది.

నేను మెల్లిగా గ్రౌండులో తిరిగి తిరిగి [illegible] వెయిటింగు రూమువేపు వెళ్ళాను. ఆ రుమాలు యిచ్చివేద్దామనే సదుద్దేశంతోనే వెళుతున్నానని నన్ను నేనుసమాధానపరుచుకున్నాను. నేను మెట్లవరకు వెళ్ళేసరికి రాధ ఎదురు పడింది. వరండాలోనూ, చుట్టుప్రక్కల ఎవరైనా ఉన్నారా అని చూడటం నేను మొదట చేసిన పని.

నన్ను చూసి ఏమనాలో తెలీక కాబోలు, నమస్కారం అంది.

నేనుకూడా 'నమస్కారం' అని జేబులోంచి రుమాలు తీశాను. రాధ ముఖంలో ఆశ్చర్యం కనిపించింది.

"ఇది మీది. ఇందాక గేటుదగ్గర దొరికింది. యిద్దామని ..."

"గేటుదగ్గరాగి గులాబీపూలుకట్టుకుని వచ్చాను. పూలు తీసి తల్లో పెట్టుకున్నాను. ఇది ఏమయిందో అని యిప్పుడే చూసుకుంటున్నాను." అన్నది ఆమె తడబడుతూ.

నేను నవ్వాను హీరోయిక్‌గా. "పూలు తీసి తల్లో పెట్టుకుని యిదికట్టి పారేశారు మీరు. కాయితం అనుకున్నారేమో ఒకవేళ. ఇంకా పూల వాసన వేస్తోంది మత్తు ఎక్కేలా .." అన్నాను నేను మళ్ళీ వాసన చూస్తూ. రాధముఖం ఎర్రబడింది.

ఆమెవంక ఒక్క నిముషం చూసి, "మనకి క్లాసుల్లేవు యిప్పుడు" అన్నాను.

"నమస్కారం" అని లోపలికి వెళ్ళిపోయింది ఆమె.

"ఇదుగోండి రుమాలు మీ దగ్గర కవర్ వున్నదా? " అన్నాను.

"ఉంది" అని లోపలికి వెళ్ళి తెచ్చియిచ్చింది ఆమె.

మళ్ళీవారం యిస్తానని చెప్పి నేను వచ్చేశాను. మైదానంలో గడ్డిమీద పడుతున్న ఎండ అందంగా కనిపించింది నాకు. శర్మ ఆగాడు.

"ఇంతేనా ?" అన్నది సావిత్రి.

అతనునవ్వాడు. "చాలా ఏమిటే నీకింతవరకు"

"ఇంకేమయినా జరిగితే చెప్పండి. అసలు విషయం ఎందాకా వెళ్ళింది చెప్పక మీరు ఎండ అందంగా ఉందని వర్ణిస్తారేమిటండీ ?" అన్నదామె.

"చూశావా ?.నీ కిప్పుడే అనుమానం. అందుకే నేను ఏమీ చెప్పను. శాంతంగా బ్రతుకుదామన్నాను."

"చెప్పండి. ఏమీ అనను. ఇంక చెప్పండి" అన్నదామె.

"ఎండ అందంగా కనిపించింది. అన్నివస్తువులవంకా మామూలుగా కాక ఆరమోడ్పు కన్నులతో చూడ బుద్ధివేసింది.

ఆ తర్వాతరోజు రాధను గేటుదగ్గర చూడటం నమస్కారాలనుకోవడం, పరిపాటైంది. మరి వారానికి పుస్తకం యిచ్చేశాను. పరిచయం మెల్లగా మనకేవాళ్ళం యిద్దరం.

నాకు [illegible] చెప్పు తప్పేశారు. ఆ రోజుల్లోనే ఒకనాడు మేము వీడ్కోలు పార్టీ పెట్టుకున్నాము. పార్టీ చాలా బాగా జరిగింది. కొందరం ఆవేశంగా మాట్లాడాము. రాధ విద్యార్థుల తరపున మాట్లాడింది. రాత్రి ఎనిమిదయింది అంతా అయ్యేసరికి.

చాలామంది వెళ్ళిపోయారు. పార్టీ ఏర్పాటు చేసిన కొందరు మాత్రం మిగిలాము. వరండాలోకి వచ్చేసరికి రాధ అక్కడ నిలబడివుంది. నన్ను పిలిచింది. నేను వెళ్ళాను. "కారు రాలేదు. ఇంటిదాకా దిగబెడతారా" అన్నది. నేను తలూపాను. ఆమెతోపాటు ఆడపిల్లలు ఎవరూలేరు. అందరూ వెళ్ళిపోయారు. తానొక్కతే ఉన్నదన్నమాట. నేను నాతోటి స్టూడెంట్సుతో చెప్పనిచ్చి, 'పదండి' అన్నాను. వాళ్ళంతా ఏమనుకుంటారన్న ఆలోచన రాలేదనుకుంటాను నాకు.

వెన్నెల కొంచెంగా ఉంది. నా మనస్సు భారంగా వుంది. కాలేజీ భవనాలూ, చెట్లూ, మైదానం, గడ్డివెన్నెలా, మసక మసకగా కనిపించాయి. దిగులుగా అనిపించింది. మరికొన్ని రోజుల్లో యివన్నీ వదిలిపోవాలి కదా అని. [illegible] రాధ చదువుతున్న విషయం కొంత సంతోషం కలిగించింది.

"ఏం చేస్తారు మీరు బి. ఏ. అవాక ?" అన్నాను.

"ఏమీ అనుకోలేదింకా...మీరు?" అన్నది.

"ఎం. ఎ., చదవాలని., కానీ క్లాసు రావాలిగా [illegible]" అన్నాను. [illegible] నవుస్తోందామె. మరో [illegible] వుంది వాళ్ళిల్లు, ఆ రోడ్డు నిర్జనంగా ఉంది.

"నాలుగేళ్ళు మీరూ, నేనూ ఈ కాలేజీలో వున్నామన్నమాటేకానీ," [illegible] అనిపోయాను నేను.

ఆమె నవ్వింది. "స్నేహం కలవలేదంటారా?"

వాళ్ళింటి గేటుదగ్గరకు వచ్చేశాం. వరండాలో లైటు వేసివుంది. కిటికీల్లోంచి, పూలమొక్కల్లోంచి వెలుగు కనిపిస్తోంది.

గేటుదగ్గర ఆమె వెనక్కి తిరిగి "ఎప్పుడు కనిపిస్తారు మళ్ళీ?" అన్నది. మబ్బులు విడిపోయి, తెల్లని వెన్నెల ఆమెమీద పడుతోంది. తెల్లని చీరకట్టుకున్న ఆమె నా కళ్ళకి దేవకన్యలా అనిపించింది. ఆ గేటు తీసుకుని, లోపలికి వెళ్ళిపోతే ఎంతో దూరమైపోతుంది . . . నాకు అనిపించింది.

"రాధా!" అన్నాను నేను. ఆమె ముఖాన చిరునవ్వు కనిపించింది. "కనిపించరా?" అన్నది.

చటుక్కున ఆమె చేయిపట్టుకున్నాను. రెండు చేతుల మధ్య ఆమె చేయి గట్టిగా పట్టుకున్నాను. ఆమె తల సిగ్గుతో వంచేసింది. అంతలో వరండాలో ఎవరో కదిలిన అలికిడైంది. చటుక్కున చేయి విడిపించుకుని [illegible] నేను కూడా వెనక్కి తిరిగి వచ్చేశాను.

తరువాయి 46వ పేజీలో



తరిగే తరువులో విరిసె భవనం    జి. కృష్ణమోహనరావు..

అతను సావిత్రివంక చూశాడు. ఆమె ముఖం వెలవెలబోతోంది. "అంతే సావిత్రీ! అంతే జరిగింది. పరీక్షలు జరిగినన్నాళ్లూ ఆమె కనుపించలేదు నాకు. నిజానికి కనుపిస్తుందేమో అని దాక్కున్నాను నేను. పరీక్షలు కాగానే వాళ్ల నాన్నగారికి బదిలీ ఐపోయి రాధ వెళ్లిపోయిందని తెలిసింది. ఆనాటినుంచీ యిప్పటి వరకు చూడలేదు ఆమెని."

సావిత్రి తల పక్కకు త్రిప్పుకుని కూర్చుంది. "చూడు ఏమిటది" అని ఆమెని తనవేపుకు తిప్పుకున్నాడు శర్మ.

ఆమె కళ్లు వాల్చేసింది. క్రిందిపెదవి పంటితో నొక్కిపట్టింది. గడ్డం ఎర్రబడింది. భర్త పలకరింపుకి ఆమె కళ్లు మరింత వాల్చేసింది. ముఖం బలవంతాన త్రిప్పేసుకోబోయింది. కానీ, వల్లని కనురెప్పల కొసలనుంచి రాలిన కన్నీటి చుక్కలు అతని చేతిమీద పడ్డాయి.

"ఏమిటది? ఇలా చూడు — సావిత్రీ, చూశావా మరి, యింత బాధపడతావా?" ఆమె అతన్నించి విడిపించుకుని చరచర అవతలి గదిలోకి వెళ్లిపోయింది.

శర్మ వెంటవెళ్లాడు. ఆమె మంచంమీద పడుకుని ఏడుస్తోంది. "సావిత్రీ — ఇల్లా కూర్చో. విను నామాట." బలవంతాన ఆమెని కూర్చోపెట్టి, తను పక్కన కూర్చున్నాడు.

"చెప్పేదాకా వూరుకున్నావుకాదు. తర్వాత యిల్లా బాధపడతావా? అది చిన్నతనం. ఆ అమ్మాయి నామీద యిష్టం చూపింది. నా వయస్సుకూడా అల్లాంటిదే. నిండా ఇరవై ఏళ్లు లేవు — కానీ నా మనస్సులో ఆఅమ్మాయికి ఎన్నడూ చోటులేదు. కుంచెం వూగిసలాడింది మనస్సు. అంతే. చూడు సావిత్రీ — నేను అందానికి లొంగిపోయే వాడిననుకున్నావా? ఇంకా ఎన్నివుండాలి స్త్రీలో నేను కోరేవి. నీలాటి సంపూర్ణమైన వ్యక్తికోసమే తపించాను. నువ్వు దొరికావు."

సావిత్రి ఏడుపు మానేసింది. కానీ — అతని చేతుల స్పర్శ తగిలితే, వళ్లు జలదరిస్తోంది. మనస్సంతా వర్షించడానికి సిద్ధంగా వున్న మేఘంలాగా బరువుగా వుంది. అతణ్ణి సమ్మోహపరిచి, మతిలేనివాడుగా ప్రవర్తించేటట్లు చేసే శక్తి తన కొక్కతెకే వుండాలి. ఆ శక్తి ఒక్కక్షణమైనా మరో స్త్రీ ప్రదర్శించ గలిగిందంటే — గుండెలలిసిపోతాయి.

తనని సముదాయిస్తున్న భర్తకి దగ్గరగా జరిగింది సావిత్రి.

రైలు ఆగింది ఏదో స్టేషనులో. చదువుతున్న పత్రిక మడిచి, కిటికీలోంచి బయటకు చూడ సాగింది సావిత్రి. తప్పనిసరై యీ పాసెంజరులో ఎక్కాల్సివచ్చింది. శర్మకి భయం, తను రాత్రి ప్రయాణం చేస్తుందంటే. పినతండ్రి కూతురు పెళ్లికి వెళ్లాలని అనుకోగానే, మునిగిపోయినట్లుగా పాసెంజరుకి టిక్కెట్టు కొనుక్కుని వచ్చాడు. తీరా స్టేషనులో వచ్చిచూసే సరికి సెకెండుక్లాసు ఆడవాళ్ల పెట్టె అంతకీ తానొక్కత్తే అయింది. మగవాళ్ల పెట్టెలో జనం చాలామంది వున్నారు. టైములేకపోయింది మరో పెట్టెలోకి మారడానికి. పోర్టరు ధైర్యం చెప్పాడు ఫరవాలేదని, దారిలో ఎవరో ఒకరు ఎక్కుతారని.

ప్లాటుఫారం అంతా సందడిగా వుంది. "అమ్మా! తలుపు తీయండి" అన్న పిలుపుకి తల పక్కకి తిప్పిచూసింది సావిత్రి. లేచి, పైనవున్న లాక్ తీసింది. పోర్టరు, వెనకాల ఒకావిడ ఎక్కారు. పెట్టె పైనపెట్టి, "బిస్తర్ విప్పాలా?" అని అడిగాడు వాడు. ఆమె వద్దన్నట్లు తలూపి, వాడికి డబ్బిచ్చి పంపేసింది.

తలుపు దగ్గరకొచ్చి నిలబడింది. ప్లాటుఫారంమీద యిద్దరు మొగవాళ్లు, ఒకావిడ నిల్చుని వున్నారు. వాళ్లతో మాట్లాడసాగింది. ఈలోగా గంట కొట్టారు.

"ఉంటామండీ — రాధగారూ, వుత్తరం వ్రాయండి చేరినట్లు." అని అన్నది ఒకావిడ.

రాధ అన్నపేరు వినగానేఉలిక్కిపడి చూసింది సావిత్రి. రైలు బయలుదేరింది. ఆవిడ కనిపించనంతసేపూ చెయ్యి వూపి, లోపలికి వచ్చి కూర్చుంది సావిత్రి కెదురుగా.

చామన చాయగా వుంది. ముఖం గుండ్రంగా వుంది. ముక్కుమాత్రం కొంచెం వెడల్పించుకున్నట్లుగా వుంది. పొడుగ్గా వుంది మనిషి.

రాధ! ఎదురుగా వున్న నల్లని ట్రంకు మీద సన్నని, తెల్లని అక్షరాలతో నామం మిస్ రాధ బి. ఏ., అని వ్రాసివుంది. సావిత్రి వుండబట్టలేక పోయింది.

"ఎవ్వూరెడుతున్నారు?" అన్నది. ఆమె చెప్పి; గంటే ప్రయాణమున్నది. "మీరూ?" అని అడిగిందామె. సావిత్రి చెప్పింది. ఆమె వెంటనే ఉత్సాహంకనపరచి 'ఎవరి తాలూకు' అని అడిగింది. తన పినతండ్రి పేరుచెప్పి మీకు తెలుసా?" అని అడిగింది సావిత్రి.

"లేదండీ. నేను కాలేజీలో చదువుకునే రోజుల్లో వుండేవాళ్ళం. నా బి. ఏ. అవగానే బదిలీ ఐపోయి వచ్చేశాం."

'ఏ సంవత్సరంలో చదివారు కాలేజీలో' అని అడిగి, శర్మక్లాసే అని నిర్ధారణ చేసుకుంది సావిత్రి.

చివరకు "మీ పేరు రాధ కదూ?" అన్నది.

"ఔనండీ. పెట్టెమీద వుందికదూ?" అని నవ్వింది రాధ.

సావిత్రి చూపు ఆమె చేతులమీదికి పోయింది. వ్రేళ్ళు లావుగా వున్నాయి. కణుపులు మోటుగా వున్నాయి. గాజులుకూడా చేతికి అందమివ్వటం లేదు. ఒంటిముత్యం ఉంగరం వ్రేలికి ఉన్నది. ఆచేతికి శోభించడం లేదు. సావిత్రి చూపుమరల్చి ఆమె ముఖంవంక చూచింది. రాధ వేగజేను చేతులో పుచ్చుకుంది కానీ, బయటకు చూస్తోంది.

ఈ చేతుల్లోనూ, ఈ ముఖంలోనూ ఏమి అందాలు కనుపించాయి శర్మకి? ఆ వేళ్ళు తన భర్త చేతుల్లో ఒకసారి యిమిడాయి. యీ ముఖంలోని నవ్వుకి చలించాడు—అని స్ఫురించే సరికి సావిత్రి మనస్సులో రాధ ఉవ్వెత్తున లేచింది.

రెండు నిముషాలు గడిచాయి. "శర్మ అనే ఆయన ఎవరైనా వుండేవారా మీ క్లాసులో?"

"శర్మ? ఔను మీ కేమవుతా ..." అన్న దామె.

"ఆయన మీకు బాగా తెలుసా?"

"పరిచయం వుండేది కొంచెం. మీటింగుల్లో నాటల్లో పాల్గొంటూండేవాళ్ళం. మీకు ఏమవుతా రాయన?"

సావిత్రి తల వంచేసింది. "మావారే" అన్నది. అని తలెత్తి రాధముఖంలో మార్పులకోసం చూసింది.

రాధ నవ్వింది. "వోహో! శర్మగారి భార్య అన్న మాట మీరు. ఎక్కడున్నారాయన? చాలా ఏళ్ళయింది కలిసి." అన్నది.

మార్పు లేవీ లేవు ఆ ముఖంలో.

"ఇప్పుడు కాలేజీలో లెక్చెరరుగా ఉన్నారు. మీక్కూడా పరిచయం వుండేదా?" మళ్ళీ అడిగింది సావిత్రి.

"మీటింగుల్లో నే కలిసేవాళ్ళం. ఒకటే గ్రూపు మా యిద్దరిదీ. చాలాబాగా మాట్లాడేవా రాయన. లెక్చరరుగా రాణిస్తారు" చిరునవ్వుతో అన్నది రాధ.

"ఐతే, ఆయన కాలేజీలో హీరో అన్నమాట అప్పట్లో."

ఇలా అనడం శుద్ధ తెలివితక్కువ అని తెలుసు సావిత్రికి. కానీ రాధని కొలవాలనిపిస్తోంది. రాధ నవ్వి వూరుకుంది.

సావిత్రి యింకేమీ మాట్లాడలేదు. వెనక్కి తిరిగి బయటకు చూసింది. శర్మ తనని యిల్లా అన్యాయం చేశాడు. రాధ అప్పటి విషయాలను గుర్తుకు తెచ్చుకుంటూవుంది. తనమీద అంత మరులు చూపించి మళ్ళీ వేరే పెళ్ళిచేసుకున్నాడు. ఏమిటీ మనిషని హేళనగా అనుకుంటుంది. ఎంత చులకన ఐపోతుంది, ఆమె దృష్టిలో తను! సావిత్రికి దుఃఖమయంగా కనిపిస్తోంది అంతా. ఉక్రోషం వస్తోంది. పట్టరాని దుఃఖం వచ్చింది ఆమెకి. ఎంత ఆపుకుందా మన్నా ఆగలేదు.

కొంతసేపు గడిచింది. రాధ లేచిన అలికిడైంది. కొంగుతో గబగబ కళ్ళు తుడుచుకుంది సావిత్రి.

"ఇల్లా చూడండీ!" అన్నది రాధ. ఆమె తన ప్రక్కని వచ్చి కూర్చుంది. "ఏమిటో బాధ పడుతున్నారు. నాకు చెప్పకూడదా?" అన్నది. సావిత్రికి తనమీద తనకే జాలివేసింది. జరిగింది చాలక ఆమెతో చెప్పుకోవాలి కూడానా! చెప్పుకుంటే ఆమె తనని నోదారుస్తుందా? ఎంత ఖర్మం వచ్చింది! మరింత ఏడుపు వచ్చింది సావిత్రికి.

"ఇల్లా తిరగండి. చెప్పండి మరి." సావిత్రి సరిగ్గా కూర్చుంది. కళ్ళు తుడుచుకుంది.

"ఆయనతో అప్పట్లో బాగా స్నేహమేమో మీకు" అన్నది మెల్లగా.

రాధ మాట్లాడలేదు. ప్రశ్నార్థకంగా చూసింది.

"మీకు పెళ్ళికాలేదుకదూ?" అన్నది సావిత్రి మళ్ళీ.

రాధ లేదని తలూపింది. ఒక్కక్షణం ఆగి "మీ రెందుకని బాధపడుతున్నారు. ఏదో జ్ఞాపకమొచ్చినట్లుంది మీకు. చెప్పండి! బాధ తీరుతుంది" అన్నది.

"మగవాళ్ళ విచిత్రంగా వుంటారు. కాలేజీ రోజుల్లో వాళ్ళని బొత్తిగానమ్మడానికి వీల్లేదు."

రాధ ఏమీ అనలేదుకానీ, ఆమె కనుబొమలు మాత్రం ముడివడ్డాయి. రైలు వేగం తగ్గుతోంది. స్టేషను రాబోతుంది.

రాధ లేచి నుంచుని, చీరె సవరించుకుంది. "నేని స్టేషనులో దిగాలండీ — మీ ఎడ్రసు యివ్వరూ నాకు?" అన్నది. తటపటాయించి, ఎడ్రెసు చెప్పింది సావిత్రి. రాధ బేగ్ తెరిచి, చిన్న నోటు పుస్తకంలో వ్రాసుకుంది.

రైలు ఆగింది. రాధ పోర్టరుని కేకేసి, సావిత్రి వంక తిరిగింది. "వస్తానండీ — శర్మగారిని అడిగానని చెప్పండి. మీపేరు చెప్పారుకాదు యింతకీ" అనాది.

సావిత్రికి ఎందుకనో యీామెను వదలాలని పించలేదు. ఆమెకి, తనెరుగున్న విషయం చెప్పేసి, ఆమె వెళ్ళబోతోంటే, తనభర్త హృదయంలో తనకే స్థానం వున్నదని గట్టిగా చెప్పాలి. ఈ ఆలోచనలన్నీ చిక్కిరి బిక్కిరిగా వున్నాయి ఆమె మనస్సులో.

"సావిత్రి నాపేరు —అల్లాగేచెబుతా వారితో. ఆయనకి సంతోషం మీ పేరెత్తితే."

రాధ కనుబొమలు మళ్ళీ ముడివడ్డాయి. తనభావం ఆమె అర్థం చేసుకుందని స్పష్టమైంది సావిత్రికి.

రాధ రైలు దిగింది. గంట కొట్టారు. రైలు బయలుదేరి వెళ్ళిపోతున్నా ఆమె మళ్ళీ సావిత్రి వేపు చూడలేదు.

—"ఉత్తరం రాయకూడదు సావిత్రీ ఎన్నున్నట్లు? ఎన్నడైనా ఒక్కత్తివీ వచ్చావా?" అన్నాడు టాక్సీవాడికిడబ్బిచ్చేసి, లోపలికొచ్చిన శర్మ.

సావిత్రి యిల్లంతా నోమాటు కలియ తిరిగి వచ్చింది. "రాయలేదు" అన్నది. పెట్టెతెరచి బట్టలు తీసుకుంది.

"పెళ్ళి ఎల్లా జరిగింది?"

సావిత్రి బట్టలు మంచంమీద పడేసి, లోపలికెళ్ళి పెద్ద డబ్బాతెచ్చి తను తెచ్చిన పిండి వంటలన్నీ తీసి, దానిలో సర్దసాగింది. "బాగానే జరిగింది." అని సమాధానం చెప్పింది.

శర్మ ఆమె దగ్గరగా వచ్చి, ఆ డబ్బా ఆమె చేతుల్లోంచి లాక్కుని అవతల పెట్టాడు.

"ఏమిటా సమాధానాలు? వస్తూనే ఏం కోపం వచ్చింది చెప్పు నీకు?" అన్నాడు. సావిత్రి లేచి, అతనిమాటలు వినిపించుకోనట్లు బట్టలు వేసుకుంది.

"నేను స్నానం చేసి రావాలి" అన్నది. శర్మ వూరుకోలేదు.

"ఎందుకు సావిత్రీ — యిల్లా వేధిస్తావు నన్ను. మళ్ళీ ఏమైంది" అని విసుక్కుని, మళ్ళీ తమాయించుకున్నాడు. "నీ అమ్మ, నాన్న ఏమైనా అన్నారా అక్కడ? మీ ఆయన ముత్యాల నెక్లెసు ఎందుకు చేయించాడని కోప్పడ్డారా?"

సావిత్రి నవ్వలేదు యీ హాస్యానికి. పైగా శర్మనుంచి అవతలకు తప్పుకుని, ముఖం త్రిప్పుకుని, ఏడవడం మొదలుపెట్టింది.

"ఏమిటి సావిత్రీ?..చూడు. ఏమిటది! ఏమైంది. ఇంత బేలవైతే ఎల్లా నువ్వు! చెప్పవూ నాకు?" భర్త అనునయిస్తూనే వున్నాడు. సావిత్రి ఏడుస్తూనే వుంది. ఎల్లాగో చివరికిఅన్నది ఆమె. "నా బ్రతుకిల్లా అన్యాయమై పోతుందనుకోలేదు."

శర్మ అసహనం చూపాడు. "ఏం సావిత్రీ— అల్లాంటి మాటలు అంటావు. నీకు వచ్చిన కష్ట మేమిటో చెప్పు."

"ఆవిడ కనిపించింది రైల్లో. చెప్పింది — మీరు స్నేహంగా వుండేవారని."

"ఏవిడ? స్నేహంగా వుండడమేమిటి?" సావిత్రి కళ్ళు తుడుచుకుంది. "మీకు తెలియదా ఎవరో? ఆ రాధే."

శర్మ ఒక్క నిముషం అర్థంకానట్లు చూశాడు. తర్వాత నవ్వాడు. సావిత్రిని దగ్గరకు లాక్కుని "వూరుకో...ఎవరైనా వింటే నవ్విపోతారు" అన్నాడు.

"నవ్వేటట్లుగానే వుంది నా బ్రతుకు — నన్నెందుకు యిల్లా మోసం చేశారు చెప్పండి మీరు—" మళ్ళీ ఆమె కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

"నీకు రాధ కనిపించడమేమిటి? అడిగావా కొంపదీసి నేను చెప్పిన కథని పట్టుకుని?"

"అడగాలేమిటి? తనే చెప్పింది. మీపేరు చెప్పగానే ఎంతో ఆనందించింది. మీ యిద్దరిదీ ఒకే గ్రూపనీ, మీరంటే కాలేజీలో అంతా ఖదై పోయేవారనీ చెప్పింది."

శర్మకి యిది నమ్మాలో నమ్మకూడదో తెలియలేదు. "ఎక్కడ కనిపించింది నీకు?" అన్నాడు.

"రైల్లో — వెళ్ళేటప్పుడే కనిపించింది."

శర్మ సావిత్రి ముఖం పైకెత్తాడు గడ్డం పట్టుకుని. "సావిత్రీ — నేను చెప్పిందంతా నువ్వు నమ్మడం నాదురదృష్టం. అసలు నేను చెప్పడం నాబుద్ధిపొరబాటు. నీమీద ఒట్టేసి చెబుతున్నాను సావిత్రీ — అదంతా అబద్ధం. ఆ రాధతో నాకేమీ పరిచయంలేదు. నమ్మవా నామాట ?"

భర్త కళ్ళల్లో వేదన చూసింది సావిత్రి. తనే మంటుందో అని అశాంతితో చలిస్తూ, తన ముఖంలో వెదుకుతూ చూస్తున్నాయి ఆకళ్ళు.

"నిజం సావిత్రీ — నువ్వు అదేపనిగా అడిగితే, తమాషాకి చెప్పాను. నువ్వు ఏడ్చినప్పుడే చెప్పేయాల్సింది అంతా అబద్ధమని. కానీ —ఏమిటో అప్పుడు తోచలేదు..యిదిల్లా పరిణమిస్తుందని."

సావిత్రి అతనివేపు, కళ్ళు విశాలంగా తెరుచుకుని చూస్తోంది. అతన్నిచూస్తే, ఆక్షణంలో జాలేసింది. కళ్ళు వాల్చేసి, వణికే వ్రేళ్ళతో అతని కాలరు సవరించింది. తనమీద ఒట్టువేయుడు అతను — అదే ఆమె ధైర్యం.

మెల్లిగా నవ్వింది సిగ్గుపడుతూ." "ఏమో. భగవంతుడికి తెలుసు నిజానిజాలు."—ఆనవ్వుతో శర్మ లోకంలోని చీకటి తొలగిపోయింది.

మరికాస్సేపటికి మామూలు మనిషైంది సావిత్రి. రైల్లో జరిగినవన్నీ చెప్పింది. పెళ్ళిలో జరిగినవన్నీ చెప్పింది. తిరుగు ప్రయాణమంతా వర్ణించింది. అతను ఆఫీసుకి వెళ్ళేవరకు అతనికి మాట్లాడ్డానికి వ్యవధి చిక్కలేదు.

—సాయంత్రం అతను యింటికి వచ్చేసరికి సావిత్రి చిరునవ్వుతోగుమ్మందగ్గరేకనిపించగానే, శర్మముఖం వికసించింది.

అతను కాఫీ త్రాగుతూ అన్నాడు: "సావిత్రీ —నువ్వు మళ్ళీ ఏడవనంటే ఒక్కసాయింటు చెబుతాను"

"చెప్పండి. ఏడవను." అన్నది. అతను సిగరెట్టు వెలిగించుకున్నాడు.

"నేనీకథంతా చెప్పడంలో అనవసరంగా రాధని యిరికించానుకదూ; అది నాపొరబాటు. ఎవరో అమ్మాయిని గురించి అల్లాచెప్పి, నీదృష్టిలో ఆ అమ్మాయికి లేనిపోని చాంచల్యం అంటగట్టడం అన్యాయం. . . కానీ వోవిధంగా మంచిదేనేమోలే. నీభర్త తనకాలేజీ రోజుల్లో కాలేజీ మన్మథుడనీ, గోపికల్లాగా కాలేజీ పిల్లలంతా ఆలమటించేవారని నువ్వు అనుకునే అవకాశం వుంది. అంతమంది లోంచి నన్ను ఆకర్షించి, గెల్చుకున్నకీర్తి నీకున్నదని నువ్వు గర్వించే అవకాశం కూడా వున్నది. ఏమంటావు ?"

సమాధానంగా సావిత్రి లేచి, లోపలికి వెళ్ళి ఒక వుత్తరం తెచ్చింది. చిరునవ్వుతో భర్తకిచ్చింది దాన్ని.

"మధ్యాహ్నంవచ్చింది...మీస్నేహితురాలి దగ్గర్నుంచి" ఆతృతగా మడత విప్పాడు శర్మ.

"సావిత్రిగారికి — వ్రాయాలా వద్దా అని నాలుగు రోజులపాటు మథనపడి, చివరికి రాస్తున్నాను దీన్ని. రైల్లో మీ ప్రవర్తన నాకు ఆశ్చర్యం కలిగించింది. తర్వాత బాధ కలిగించింది. మెల్లిగా ఆలోచించుకోగా నాకు ఒకటే అర్థం స్ఫురించింది. అది అబద్ధమైతే సంతోషమే.

కానీ — నాకు సంబంధించినంత వరకు, కలత పెట్టుకోలేను నేను.

కాలేజీ రోజుల్లో నాతో శర్మగారి పరిచయాన్ని గురించి మీకు ఏవో అపోహలువున్నట్లునేను మీ మాటలని బట్టి పసికట్ట గలిగాను. మీరు నన్ను అవమానించినంత పనిచేశారు. కానీ—నేను కొంత ఆలోచించుకుంటే గానీ యిది తోచలేదు. నాకు బాధ కలిగింది.

ఆయన సూచాయగా అన్నమాటలనుబట్టి మీరు వూహాలు చేసుకున్నారు. లేక, ఆయన స్వయంగా మీకేమైనా కల్పించి చెప్పారో నాకు తెలీదు. కానీ మిమ్మల్ని అనాడుచూస్తే, జాలి కలిగింది. మీరు నాపేరు తెలుసుకుని, వివరాలన్నీ కనుక్కుని వెంటనే ఏడవడం, ఆతర్వాత తరచి తరచి ఏవో అడగడం — ఒక్కటే అర్థం కనుపించింది.

మీ సౌఖ్యానికి భంగం కలిగించే పరిచయమేదీ ఆయనకీ నాకూ లేదు. నేనింత స్పష్టంగా రాస్తున్నందుకు మీరు ఏమనుకున్నానరే. నేనే ఏదో కల్పించుకొని, మీ ప్రవర్తనకి అర్థాలు తీసివుంటే — క్షంతవ్యురాలినికానీ, అల్లామనం విడిపోవడంవల్ల ఏదో అసంపూర్తిగా మిగిలిపోయినట్లు అనిపించింది నాకు. నామనస్సులోని అసంతృప్తిని తీర్చుకోవడానికే వ్రాస్తున్నాను దీన్ని.

మరివుంటాను.

రాధ"

ఆవుత్తరం మడిచి, శర్మసాలోచనగా చూశాడు సావిత్రి వంక. కాస్సేపయాక నవ్వాడతను. "అఖండురాలివి సావిత్రీ నువ్వు!" అన్నాడు.

సమాధానంగా సావిత్రి నవ్విన నవ్వు, పసిపిల్ల దరహాసంలా వుంది.

★

